www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 26 ఫిబ్రవరి 2024

నేడు యథావిధిగా స్పందన : కలెక్టర్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లా, డివిజన్, మండల స్థాయి స్పందన కార్యక్రమం సోమవారం యథావిధిగా జరుగుతుందని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా, డివిజన్, మున్సిపల్, మండల, సచివాలయం పరిధిలో యథావిదిగా స్పందన జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకూ ఫిర్యాదులను స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. రాజమహేంద్రవరంలోని కలెక్టరేట్‌లో, అలాగే డివిజన్ స్థాయిలో ఆర్‌డిఒ, మున్సిపల్ స్థాయిలో కమిషనర్లు, మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి, గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రజలు నుంచి సంబంధిత సిబ్బంది అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

రైతులకు దక్కని సహకారం

- వ్యాపార ధోరణిలో పిఎసిఎస్‌లు
- ప్రయివేటుకు కట్టబెట్టే ప్రయత్నాలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి. ఒకప్పుడు రైతుల కోసం ఏర్పాటైన సంఘాలు వ్యాపార ధోరణిలోకి వెళ్లిపోతున్నాయి. పిఎసిఎస్‌ల్లో 50 శాతం వాటాలు ప్రయివేటు వ్యక్తులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై విమర్శలు వినిపిస్తున్నాయి. క్రమేపీ రైతు సేవల నుంచి ప్రాథమిక వ్యవసాయ సంఘాలు తప్పుకునేందుకు తలుపులు తెరుచుకుంటున్నాయి. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలకు అధికారాలు కట్టబెట్టడంతో పిఎసిఎస్‌లు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయాయి. ఇప్పుడు ప్రయివేటు పరం చేయాలనే ప్రయత్నాలతో అవి మరింత నిర్వీర్యం కానున్నాయి. ఈ పరిణామాలతో అందులో పనిచేసే ఉద్యోగులూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల సైతం వారు రోడ్లపకి వచ్చి వివిధ రూపాల్ల నిరసనలు సైతం చేశారు.

ఉమ్మడి తూర్పుగోదావ జిల్లాలో 299 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉన్నాయి. తొలుత ఎటువంటి రుసుం చెల్లించకుండానే రైతులు ఈ సంఘాల ద్వారా పంట రుణాలు, ఎరువులు పొందేవారు. పంట ఉత్పత్తులు విక్రయించిన తరువాత తిరిగి చెల్లించేవారు. అక్కడకు కొద్దిరోజుల తరువాత సభ్యత్వ రుసుం కింద రూ.10 వసూలు చేయడం ప్రారంభించారు. సంఘం సభ్యులు ప్రాంతీయ వ్యవసాయ కో-ఆపరేటివ్ బ్యాంకుల నుంచి కూడా పంట రుణాలు పొందేవారు. ప్రస్తుతం పిఎసిఎస్‌ల్లో రైతుల సభ్యత్వం తగ్గిపోయింది. తాజాగా సభ్యత్వ రుసుం రూ.300కు చేరింది. గ్రామాల్లో రైతులను వడ్డీ వ్యాపారులు పీల్చిపిప్పిచేయటంతో రైతులు ఉద్యమబాట పట్టారు. ఫలితంగా

మూడు దశాబ్దాల క్రితం ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా సహకార వ్యవస్థను తీసుకొచ్చింది. నాబార్డు రాష్ట్ర సహకార బ్యాంకులకు రుణాలు ఇస్తే.. అక్కడ నుంచి జిల్లా సహకార బ్యాంకులకు, అటు తరువాత ప్రాంతీయ కోపరేటివ్ బ్యాంకులకు రుణాలు సర్దుబాటు చేస్తారు. రాష్ట్రంలో గత ఐదేళ్లుగా సహకార వ్యవస్థకు నిధుల సర్దుబాటు నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలకే అన్ని నిధులు మళ్లిస్తుండడంతో ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. విత్తనాలు, ఎరువుల సరఫరా సైతం తగ్గిపోయింది. జిల్లాలో సహకార బ్యాంకుగా ఉన్న డీసీసీబీ సైతం రైతు సేవలకు దూరమైంది. సాధారణ వాణిజ్య బ్యాంకులా మారిపోయింది. రాజకీయ విభాగంగా కూడా ఆరోపణలు ఎదుర్కొంటోంది. కంప్యూటరీకరణతో పాటు వసతుల పరంగా మెరుగుపడినా రైతులపరంగా ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదు. ప్రైవేటుపరం చేయడానికి కూడా ప్రయత్నిస్తున్నారని తెలియడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. 1964 నాటి సహకార చట్టానికి చేసిన సవరణలు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను నిర్వీర్యం చేసేలా ఉన్నాయి. వీటితో రైతులతో పాటు వాటిలో పనిచేసే ఉద్యోగులకు సైతం ఇబ్బందిగా మారే పరిస్థితులు నెలకొన్నాయి.

శిలాఫలకం వద్ద కలెక్టర్ తదితరులు

క్రిటికల్ కేర్‌తో మెరుగైన వైద్యం

కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లా ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్యం కోసం క్రిటికల్ కేర్ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. రూ.23.75 కోట్లతో నిర్మిస్తున్న 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌ను వర్చువల్ ద్వారా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకంలో భాగంగా దీన్ని నిర్మించనున్నారు. స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రూ.23.75 కోట్ల అంచనాతో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌ను భారత ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అంటు వ్యాధులు, క్లిష్ట వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. క్రిటికల్ కేర్ బ్లాక్ ద్వారా వైద్య సేవల సామర్థ్యాన్ని పెంచే అవకాశం ఉందన్నారు. కొత్తగా జిల్లా ఏర్పాటు చేసిన తరువాత రాజమహేంద్రవరంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశారన్నారు. క్రిటికల్ కేర్ సర్వీసెస్‌లో ఎమర్జెన్సీ, సర్జికల్, ఇంటెన్సివ్ కేర్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలకి మరింత మెరుగైన వైద్య చికిత్సలు అందుతాయన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బి.సౌభాగ్యలక్ష్మి మాట్లాడుతూ 35వేల చదరపు అడుగుల విస్తీర్ణంగా క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణం జరుగుతుందన్నారు. జిప్లస్3 బిల్డింగ్‌ను నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. మౌలిక సదుపాయాలు కల్పన

వర్చువల్‌గా పాల్గొన్న కలెక్టర్, ఇతర అధికారులు

కోసం గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం. కొత్తగా జన్మించిన పిల్లల సంరక్షణ కోసం రెండు ఎల్‌డిఆర్ లేబర్, డెలివరీ, రికవరీ గదులు, రెండూ మీన్ కార్పస్కులర్ హిమోగ్లోబిన్ గదులు, అత్యవసర వార్డు - 5 పడకలు, ఎక్స్-రే గది, అల్ట్రాసౌండ్ గది పాయింట్ ఆఫ్ కేర్ ల్యాబ్ ఏర్పాటు చేస్తారన్నారు. మొదటి అంతస్తులో 24 పడకలతో ఐసోలేషన్ వార్డులు, ఐసోలేషన్ రూమ్‌లు, కౌన్సెలింగ్ గది, ఎహెచ్‌యు ఎయిర్ గది, వైద్యులు, నర్స్ స్టేషన్, రెండవ అంతస్తులో రెండు డయాలసిస్ యూనిట్స్ , హెచ్‌డియు వార్డ్-6 పడకలు (2 పీడియాట్రిక్ బెడ్‌లతో సహా), 10ఐసియు పడకలు, మూడవ అంతస్తులో రెండు ఆపరేషన్ థియేటర్లు, ప్రీ ఒపి, పోస్ట్ ఓపిన్, అనస్థీషియా గది అందుబాటులో రానున్నట్లు తెలిపారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.లక్ష్మీసూర్యప్రభ మాట్లాడుతూ క్రిటికల్ కేర్ బ్లాక్ రానున్న రోజుల్లో వైద్య సేవల పరంగా క్రియాత్మకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ ఎ.చైత్రవర్షిణి, జిల్లా వైద్య ఆరోగ్య అదికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సౌభాగ్యలక్ష్మి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.లక్ష్మీ సూర్యప్రభ, వైద్యులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.సుందరబాబు అన్నారు. ఆదివారంఉండ్రాజవరం భవన నిర్మాణ కార్మికుల సంఘ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల పట్ల అనుసరిస్తున్న వైఖరిని ఎండగట్టారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో భవన నిర్మాణ కార్మికులకు వైసిపి ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని ప్రశ్నిస్తూ రెండు రోజుల పాటు దీక్షలను నిర్వహించాలన్నారు. దీక్షా శిబిరాలకు వివిధ రాజకీయ పార్టీల నాయకులను ఆహ్వానించాలన్నారు. సమస్యల పరిష్కారానికి ఏ పార్టీ ఏం చేస్తారో అడగాన్నారు. 1214 మెమో రద్దు చేయాలని, సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను కొనసాగించాలన్నారు. వీటిని అమలు చేసే వారికే ఓటు వేయాలన్నారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు, భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మన శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి వివి సుబ్బారావు, సిద్ధ రాము వెంకట్రావు, మేక వెంకటేశ్వరరావు, కామిశెట్టి సత్తిబాబు, ఎస్కే వల్లి, పలువురు సంఘ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సుందర్‌బాబు

పనులను ప్రారంభిస్తున్న నాయకులు

వాటర్ ట్యాంక్ నిర్మాణాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి- గోకవరం

మండల కేంద్రమైన గోకవరం ఊరకాలువ గట్టుపై 1వ సచివాలయం పరిధిలో రూ.27లక్షలతో 40 వేల లీటర్ల సామర్థ్యం గల జలజీవన్ మిషన్ నిధులుతో మంచినీటి వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సర్పంచ్ కొమరం శ్రావణ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోకవరం సొసైటీ అధ్యక్షులు దాసరి చినబాబు, గోకవరం మండల సచివాలయల కన్వీనర్ దాసర రమేష్, వైసీపీ నాయకులు సుంకర వీరబాబు, సుంకర రమణ, దాసరి సతీష్ నపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాజీ సభ్యులు పులపర్తి బుజ్జి, చింతల అనిల్, మెహర్‌బాబా, తోలేటి రాంప్రసాద్, దాసరి చినసతీష్, బదిరెడ్డి రాంబాబు, సురేష్, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ హరిరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే తంటికొండ దళిత కాలనీలో మంచినీటి వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సర్పంచ్ బదిరెడ్డి సత్యనారాయణమ్మ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అధ్యక్షులు దాసర చినబాబు, సుంకర వీరబాబు, సుంకర రమణ, బదిరెడ్డి సుబ్బయ్య, బదిరెడ్డి అప్పన్న దొర, దేవస్థాన చైర్మన్ బడిరెడ్డి రాంబాబు, వైస్ ఎంపిపి మడికి మైనర్‌బాబు, బదిరెడ్డి నాగ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సమాజ సేవలోనూ ముందుండాలి

ప్రజ్ఞా వికాస పరీక్ష బహుమతి ప్రదానోత్సవంలో వక్తలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యార్థులు చదువుతోపాటూ సమాజసేవలనూ ముందుండాలని ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ప్రజ్ఞా వికాశ పరీక్ష బహుమతి ప్రదానోత్సవ సభలో వక్తలు అన్నారు. ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో బహుమతి ప్రదానోత్సవం యుటిఎఫ్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.భాస్కర్, ఎన్.రాజా మాట్లాడారు. ఈ ప్రజ్ఞా వికాస పరీక్ష నగరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించామని తెలిపారు. ఈ పరీక్షలో 500 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఇందులో మొదటి పది మందికి బహుమతులు ఇస్తున్నామని తెలిపారు. ముఖ్యఅతిథులుగా యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.విజయగౌరి, జిల్లా కార్యదర్శి ఎన్.రవిబాబు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులందరూ బాగా చదువుకోవాలని, మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో జరిగే అన్యాయాల్ని ప్రశ్నిస్తూ చదువుతో పాటు సమాజ సేవలో కూడా ముందుండాలన్నారు. నైపుణ్యాల ఆధారంగా పైకి వెళ్లాలన్నారు ఈ పరీక్షలో మొదటి బహుమతి వి.సాయిష్, ద్వితీయ బహుమతి డి.వీరశర్వాని, తతీయ బహుమతి రోహిత్ కుమార్, హేమ లోకేష్, దుర్గ పవన్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు నరేష్, శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ నాయకులు జ్యోతిర్మయి, రాంబాబు, కనక, మహేష్, ముదిల, ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విజేతలతో నిర్వాహకులు

'అభివృద్ధికీ అరాచకానికి మధ్య పోటీ'

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు, పెత్తందారులకు మధ్య పోటీ జరుగుతుంటే.. రాజమండ్రిలో మాత్రం అభివద్ధికీ, అరాచకానికీ మధ్య పోటీ జరుగుతోందని వైసిపి సిటీ కో-ఆర్డినేటర్ మార్గాని భరత్‌రామ్ అన్నారు. 47వ వార్డులో వైసిపి యువజన విభాగం నగర అధ్యక్షుడు పీతా రామకృష్ణ ఆధ్వర్యంలో 200 మంది వైసిపిలో చేరారు. టివి రోడ్డు వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీ భరత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఎంపీగా ఎన్నికైన తరువాత చేసిన అభివృద్ధిని చూడాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా జరగనంత అభివృద్ధి చేసి చూపించానన్నారు. నాలుగు దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న టిడిపి నేతలు, ఒకే కుటుంబానికి చెందిన మేయర్, ఎంఎల్ఎ, ఎంఎల్‌సిలు ఏం చేశారని ప్రశ్నించారు. రాజకీయ ముసుగులో సామాన్యులను వడ్డీ వ్యాపారం పేరుతో పీడించుకుని వారి ఆస్తులు కబ్జా చేయడం, ముక్కు పిండి చక్ర వడ్డీలు..బారు వడ్డీలు వసూలు చేయడం చాలా నేరమన్నారు. ఇటువంటి వారు రాజకీయాల్లోకి రానీయకూడదన్నారు. ప్రజలు ఓటు వేసే ముందు ఒక్క క్షణం ముందు ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో చోడిశెట్టి సత్యవేణి, తిరగాటి దుర్గ, గుడాల ఆదిలక్ష్మి, గుడాల ప్రసాద్, పాస్టర్ ప్రవీణ్ కుమార్, రేగుల్ల బాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్ష

జిల్లా వ్యాప్తంగా 53 కేంద్రాల్లో నిర్వహణ

84 శాతం మంది హాజరు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో ఆదివారం జరిగిన గ్రూప్-2 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఆదివారం రాజమహేంద్రవరంలోని ఎస్‌కెవిటి డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో గ్రూప్-2 పరీక్షా కేంద్రాలని జెసి తేజ్‌భరత్‌తో కలిసి ఆమె పరిశీలించారు. విఎల్.పురంలోని శ్రీచైతన్య జూనియర్ కాలేజిలో పరీక్షా కేంద్రాన్ని డిఆర్ఓ నరసింహులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 53 పరీక్షా కేంద్రాల్లో గ్రూప్-2 పరీక్ష జరిగిందన్నారు. 18,501 మంది అభ్యర్థులకు 15,709 మంది హాజరయ్యారన్నారు. రాజమహేంద్రవరం డివిజన్‌లో 35 కేంద్రాల్లో, కొవ్వూరు డివిజన్‌లో 18 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించారన్నారు.

తాళ్లపూడి : తాళ్లపూడి మండలంలో 720 మందికి 564 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. కేంద్రాల వారీగా వేగేశ్వరపురం జిల్లా పరిషత్ ఉనత పాఠశాలలో 260 మంది విద్యార్థులకు 208 మంది తాళ్లపూడి లో కరి బండి డిగ్రీ కళాశాల లో 240 మంది విద్యార్థులకు 179 మంది శ్రీ పరసపద్మ రాజారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 240 మంది విద్యార్థులు గాను 177 మంది పరీక్షలకు హాజరయ్యారు. తాళ్లపూడి ఎంపిడిఒ రమణ తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎఎస్ఒ జోడాల వెంకటేశ్వరరావు, గోపాలపురం డిప్యూటీ తాసిల్దార్ కష్ణ లైజన్ ఆఫీసర్లుగా వ్యవహరించారు.

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్,జెసి

సన్నాహక సమావేశంలో పాల్గొన్న జనసేన నాయకులు, కార్యకర్తలు

తాడేపల్లిగూడెం సభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - గోపాలపురం

తాడేపల్లిగూడెంలో ఈ నెల 28న టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు నాయకులు, కార్యర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం గోపాలపురంలోని జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వమించారు. సువర్ణరాజు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం సభను విజయవంతం చేయాలన్నారు. జగన్ అరాచకపాలనకు స్వస్తి పలికేందుకు జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు సమన్వయంగా కష్టపడి పనిచేయాలన్నారు. జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి, జనసేనలను గెలిపించాలన్నారు. కూటమిగా మొదటి సారిగా తాడేపల్లిగూడెంలో జరగబోయే ఈ బహిరంగ సభను వియవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.రాజేంద్ర, కె.గణేష్, డి.నరసింహామూర్తి, సిహెచ్.బాపిరాజు, పి.గణపతి, రాంలీల, సూర్యభగవాన్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి హయాంలో జనరంజక పాలన

ప్రజాశక్తి - గోపాలపురం

వైసిపి ప్రభుత్వం జనరంజక పాలన అందిస్తోందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న కృషి చేస్తున్నారని హోం మంత్రి తానేటి వనిత అన్నారు. ఆదివారం వేళ్లచింతలగూడేనికి చెందిన 144 మందిని ఇళ్ల పట్టాలను అందించారు. సర్పంచ్ గోళ్ల దండియ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే వారికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామన్నారు. జగనన్న కాలనీల నిర్మాణంతో ఊళ్లకు ఊళ్లు ఏర్పడుతున్నాయన్నారు. ఇళ్లు లేని పేదలు ఎవరూ ఉండకూడదని ఇప్పటికే 32 లక్షల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామన్నారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 25 లక్షల మందికి ఇళ్లు ఇస్తామని చెప్పినప్పటికీ.. మ్యానిఫెస్టోలో చెప్పిన దానికంటే మిన్నగా అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, జడ్‌పిటిసి సభ్యులు కె.లలిత, యండపల్లి శేఖర్‌బాబు, వెలగా శ్రీరామ్మూర్తి, ఎంపిటిసి సభ్యులు కొండయ్య, యండపల్లి కవిత, అన్సర్ భాషా, పంచాయతీ సెక్రెటరీ సాంబమూర్తి, డిటి కృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ప్రభుత్వాలను గద్దె దించే వరకూ పోరాటం

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన సమయం ఆసన్నమైందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకొచ్చిన నాటి నుంచి దేశంలో కుల, మత ఘర్షణలు పెరిగిపోతున్నాయన్నారు. ప్రజాస్వామ్య మనుగడకు ముప్పు వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పుల్వామా ఘటన నుంచి మణిపూర్ అల్లర్ల వరకు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో 2014లో అధికారంలోకొచ్చిన టిడిపి, 2019లో అధికారంలోకొచ్చిన వైసిపి కూడా కేంద్రంలో బిజెపికి తొత్తులుగా మారాయని విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన వాటాలను తీసుకురావడంలో ఇరు పార్టీలు విఫలమయ్యాయన్నారు. మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని దానికి సిఎం ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. 2019లో బిజెపితో తెగ తెంపులు చేసుకున్న చంద్రబాబు ఇప్పుడు ఎందుకు బిజెపితో పొత్తు కోసం తహతహలాడుతున్నారో రాష్ట్ర ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఉందన్నారు. బిజెపి ఏ పార్టీతోనైనా జతకడితే అది నీతివంతమని, ఇతర పార్టీలు జతకడితే అది అవినీతి మయమని మోడీ అనడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో తాము కొనసాగుతున్నామని వెల్లడించారు. విభజన హామీలను అమలు చేయడంలో మోడీ తీవ్రంగా విఫలమయ్యారన్నారు. ఎపికి నష్టం చేసిన మోడీకి జగన్, చంద్రబాబు, పవన్ జత కట్టడం దారుణం అన్నారు . రానున్న ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని ఆమె ప్రజలుకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలనలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత బాగా పెరిగిందన్నారరు. ఈ సమావేశంలో నగర కార్యదర్శి వంగమూడి కొండలరావు, సహాయ కార్యదర్శి సప్పా రమణ, సేపెని రమణమ్మ, శ్రీనివాస్, టి.నాగేశ్వరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న అక్కినేని వనజ

నేరాలు ఘోరాలు

కోడిపందేల స్థావరంపై దాడులు

ప్రజాశక్తి-కాట్రేనికోన

కోడిపందేలే నిర్వహిస్తున్న స్థావరంపై పోలీసులు ఆదివారం దాడి చేశారు. కాట్రేనికోన పంచాయితీ పరిధిలోని చెంచుల గురువు వద్ద కోడిపందేలు నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు దాడులు చేశారు. ఆరుగురు వ్యక్తులతో పాటు రెండు కోళ్ళు, ఆరు కత్తులు, రూ.2100 నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు.

ఘర్షణలో ఒకరికి గాయాలు

రహస్య ప్రాంతంలో నిర్వహిస్తున్న కోడిపందేల ప్రాంతంలోనే ఇరు వర్గాల మధ్య కోడిపందేల విషయమై ఘర్షణ చెలరేగింది. ఈ ఘర్షణలో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు కొట్లాటకు దిగడంతో బడుగు సతీష్ అనే వ్యక్తికి నడుముపై గాయాలయ్యాయి. కొంతమంది యువకులు గాయపడిన సతీష్‌ను ముమ్మిడివరంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించి వైద్యం చేయించారు. ఈ ఘర్షణ విషయమై తమకు ఎటువంటి ఫిర్యాదు తమకు అందలేదని ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని బాలాంత్రం గ్రామంలో శనివారం రాత్రి మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ చేశారు. ఇద్దరు యువకులు నలుపు రంగు పల్సర్ వాహనంపై వచ్చి బాలాంతరం గ్రామంలో రోడ్డు పక్కన కిరాణా షాప్ పెట్టుకుని జీవిస్తున్న మహిళ మెడ నుండి రెండున్నర కాసుల బంగారు గొలుసు దొంగిలించుకుని యానాం వైపుగా పరారయ్యారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నట్టు ఎస్ఐ జానీ బాషా తెలిపారు.

శంకుస్థాపనలో పాల్గొన్న ఉపసర్పంచ్ తదితరులు

సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని రంప ఎర్రంపాలెంలో రూ.4లక్షల పంచాయతీ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులకు ఉపసర్పంచ్ దాకారపు ధర్మరాజు ఆధ్వర్యంలో ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ తొట్ట సత్యనారాయణ, బాదంపూడి ప్రకాష్, సచివాలయం కన్వీనర్ దంగేటి వెంకటరత్నం, పిఎంసి చైర్మన్ గుప్ప, గంట వెంకటేశ్వరరావు, పాలిప వెంకటరమణ తదితరులు హాజరయ్యారు.

బాబ్జిని పరామర్శిస్తున్న రాంజీ

బాబ్జికి తోట రాంజీ పరామర్శ

ప్రజాశక్తి-గోకవరం

అనారోగ్యంతో బాధపడుతున్న గంప బాబ్జిని మాజీ మంత్రి తోట నరసింహం తనయుడు తోట రాంజీ ఆదివారం పరామర్శించారు. ఇటీవల వెన్నెముక ఆపరేషన్ చేయించుకుని ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చిన గంప బాబ్జిని రాంజీ పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వైసిపి నాయకులు సుంకర వీరబాబు, సొసైటీ అధ్యక్షులు దాసరి చినబాబు, వైసిపి టౌన్ కన్వీనర్ వీర్ల వెంకటేశ్వర్లు, తోలేటి రాంప్రసాద్, అక్షింతల రాజా, అలమండ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జొన్నలగడ్డ

'విజయం కోసం కలిసి పనిచేద్దాం'

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

రానున్న ఎన్నికల్లో విజయం కోసం టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేద్దామని నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి అన్నారు. పట్టణంలోని జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జొన్నలగడ్డ, కంటమణి రామకృష్ణ మాట్లాడారు. కొవ్వూరు నియోజకవర్గం సత్తాను చాటాలని, దీనిలో భాగంగా 28న తాడేపల్లిగూడెంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కొవ్వూరు జనసేన ఇన్చార్జ్, మాజీ ఎంఎల్ఎ టివి.రామారావు మాట్లాడుతూ టిడిపి, జనసేనలో ఏ పార్టీకి సీటు వచ్చినా అందరూ కలిసి పనిచేద్దామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎస్.చిన్ని, సూర్యదేవర రంజిత్, జనసేన పట్టణ అధ్యక్షులు దేగల రాము, మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 16న ఎపిటిఎఫ్ 80 వసంతాల వేడుక

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఎపిటిఎఫ్ 80 వసంతాల వేడుకను ఏప్రిల్ 16న తాపేశ్వరంలో నిర్వహిస్తామని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కెవివి.సత్యనారాయణ తెలిపారు. ఆదివారం రాజమహేంద్రవరంలోని నెహ్రూ నగర్ మున్సిపల్ హైస్కూల్‌లో సన్నాహక సమావేశం జరిగింది .ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కెవివి.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజీవి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సదాశివరావు బాధ్యులు సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎ.ఉదయ బ్రహ్మం విచ్చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజీవి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ ఉద్యమ మాతృ సంస్థ అని పేర్కొన్నారు. సదాశివరావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్‌ని 1944 ఏప్రిల్ 16న స్థాపించారన్నారు.

ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు

ప్రజాశక్తితో డిఐఒ రత్నకుమార్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

జాతీయ ఇమ్యూనైజేషన్ దినోత్సవం సందర్భంగా వచ్చే నెల మూడో తేదీన నేషనల్ పల్స్ పోలియో డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కాకినాడ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కె.రత్నకుమార్ తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకోవాలని ఆయన సూచించారు. పోలియో చుక్కల కార్యక్రమానికి యాక్షన్ ప్లాన్‌ను ఇప్పటికే సిద్ధం చేశామన్నారు. ఇప్పటికే సిబ్బందికి రెండు విడతలగా శిక్షణ కూడా అందించామన్నారు. జిల్లాలో ఇమ్యూనైజేషన్‌కు సంబంధించి ఆయన పలు అంశాలను ప్రజాశక్తికిచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు.

ఎంతమందికి పోలియో చుక్కలు వేయనున్నారు.?

జిల్లాలో రూరల్ ఏరియాలో 15,33,399 మంది జనాభా పరిధిలో 1,19,012 మంది చిన్నారులకు, అర్బన్ ఏరియాలో 6,10,577 మంది జనాభా పరిధిలో 64,709 మంది పిల్లలకు మొత్తంగా 21,43,976 మంది జనాభా పరిధిలో 1,83,721 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

హైరిక్స్ ప్రాంతాలు ఎన్ని.?

జిల్లాలో 358 ప్రాంతాలను హైరిస్కు ప్రాంతాలుగా గుర్తించాం. 17,784 మంది పిల్లలు ఈ ప్రాంతాల పరిధిలో ఉన్నారు. వీరిలో రూరల్ ఏరియాలో 6,732 మంది, అర్బన్ ఏరియాలో 11,052 మంది ఉన్నారు.

ఎన్ని బూత్‌లను ఏర్పాటు చేశారు.?

మొత్తం 1319 బూత్‌లను ఏర్పాటు చేసాం. 125 మంది సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో 2,638 బృందాల్లో 5,276 మంది సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనున్నారు. 55 బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ముగ్గురు సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో 220 మంది సిబ్బంది పోలియో చుక్కలు వేయనున్నారు. హోప్ ఐలాండ్‌లో సుమారు 30 మంది పిల్లలు ఉన్నారు. పోర్ట్ అధికారి అనుమతితో అక్కడ పిల్లలకు కూడా చుక్కలు వేసేలా

ఏర్పాట్లు చేశాం.

పిల్లలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి.?

విద్యార్థులు వేళకు ఆహారం తినేలా, కంటి నిండా నిద్ర పోయేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలి. ఇతర విద్యార్థులతో పోల్చి హేళనగా మాట్లాడటం వంటివి చేయరాదు. వారి మనసు గాయపరిచేలా మాట్లాడటం వంటివి చేయరాదు. పిల్లల్లో ఆత్మస్థయిర్యాన్ని నింపాలి. వారిపై ఒత్తిడి పెంచరాదు. పరీక్షల సమయంలో పిల్లలతో తల్లిదండ్రులు తరచూ మాట్లాడాలి. చదువుపై ఏకాగ్రత కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్యపరమైన ఇబ్బందులు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఆరోగ్యం బాగుంటేనే విద్యార్థులు చదువుపై దృష్టి కేంద్రీకరించగలరు.

కాపులను జగన్ మోసగించారు

చంద్రబాబుతోనే సుస్థిర పాలన
టిడిపి అభ్యర్థి ఆదిరెడ్డి వాసు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కాపులు, తూర్పు కాపులను మోసం చేసారని టిడిపి, జనసేన పార్టీ నేతలను అన్నారు. ఆదివారం జెఎన్ రోడ్డులోని జెకె గార్డెన్స్‌లో రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, టిఎన్‌టియుసి నగర అధ్యక్షులు నల్లం శ్రీను ఆధ్వర్యంలో టిడిపి నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో టిడిపి, జనసే పార్టీల కాపులు, తూర్పుకాపుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజమహేంద్రరం సిటీ నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ స్థానాన్ని తనకు కేటాయించిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబుకు, జనసేన పార్టీ అధ్యక్షులు

పవన్ కల్యాణ్‌కు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లకు ధన్యవాదాలు తెలిపారు. వారితో పాటు తనకు... తన కుటుంబానికి అన్ని వేళలా తోడుంటున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, నగర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సీటు ఖరారైంది భరత్ రామ్, నీ సీటు చిరిగే రోజులు దగ్గరపడ్డాయంటూ హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి గల్లంతవుతుందన్నారు. మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ కాపు కార్పొరేషన్ ద్వారా కాపులకు ఒక్క రూపాయి మంజూరు చేసిన దాఖలాలు లేవన్నారు. జనసేన పార్టీ రాజమండ్రి ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం కాపులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. గత ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్‌ను కూడా జగన్ ప్రభుత్వం ఎత్తేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణుగోపాలరాయుడు, రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజుకు సూర్యచంద్ర నిరవధిక దీక్ష

ప్రజాశక్తి-గోకవరం

పొత్తులో భాగంగా సీటు రాకపోవడాన్ని నిరసిస్తూ జనసేన జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాటంశెట్టి సూర్యచంద్ర చేస్తున్న నిరవధిక దీక్ష రెండో రోజుకు చేరకుంది. నాలుగు మండలాల జనసైనికులు దీక్షా శిబిరం వద్దకు చేరుకుంటున్నారు. ఈ సందర్భంగా పాటంశెట్టి మాట్లాడారు. పొత్తు ధర్మానికి ఇప్పటికీ కట్టుబడే ఉన్నానని, తనకు జరిగిన అన్యాయానికి తన ఆత్మహత్యే పరిష్కారమనానరు. సాధారణ ప్రజలు రాజకీయాల్లోకి ఎప్పటికీ దూరమే అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పినట్లు డబ్బులు లేని రాజకీయాలకు ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కూడా కట్టుబడి లేడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎల్ఎగా

దీక్షతో నీరసించిన సూర్యచంద్ర

పోటీ చేయాలంటే కనీసం రూ.100 కోట్లు అయినా ఖర్చు చేయగలగాలన్నారు. దీనిపై జనసైనికులు స్పందిస్తూ, నిత్యం ప్రజల్లో తిరిగే సూర్యచంద్రకు మొండి చేయి చూపించడం తగదన్నారు. తామంతా ముకుమ్మడి రాజీనామాలకు సిద్ధంగా ఉన్నామని, 48 గంటల్లో అధిష్టానం నుంచి స్పందన రాకపోతే తమ కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర నాయకులు దోసపాటి సుబ్బారావు, గోకవరం మండల జనసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, గోకవరం టౌన్ అధ్యక్షులు పదిలం మురళి, గండేపల్లి మండల అధ్యక్షులు గోన శివరామకష్ణ, జగ్గంపేట మహిళా అధ్యక్షులు నక్కపల్లి భవాని, జగ్గంపేట మండల అధ్యక్షులు మెరిసే రామకష్ణ గవిని దుర్గాప్రసాద్, జనసేన వీర మహిళ ఎస్ నాగదేవి తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలకు కెసిఆర్ అండగా నిలిచారు : ఎంఎల్‌సి కవిత

ప్రజాశక్తి-కడియం

దేశంలోనే గాక ప్రపంచంలో ఎంతో గుర్తింపు పొందిన కడియం నర్సరీ రంగానికి తెలంగాణ ముఖ్యమంత్రిగా కెసిఆర్ ఎంతో తోడ్పాటు ఇచ్చారని ఆయన కుమార్తె ఎంఎల్‌సి కవిత తెలిపారు. ఆదివారం ఆమె కడియం నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా కడియపులంక శ్రీ సత్యదేవ నర్సరీలో విలేకరులతో మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వం హరితహారం పేరుతో కోట్లాది రూపాయలతో మొక్కలను కడియం నర్సరీల నుంచి కొనుగోలు చేసిందన్నారు. ఈ ప్రాంతంలో వేలాది ఎకరాల్లో నర్సరీలు విస్తరించి ఉండటం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చదనంతో

ఎంఎల్‌సి కవితకు స్వాగతం పలుకుతున్న నర్సరీ రైతులు

విరాజిల్లేలా కెసిఆర్ అద్భుతమైన హరితహారం కార్యక్రమం నిర్వహించినట్లు కవిత పేర్కొన్నారు. ఈ పథకాన్ని నూతన ప్రభుత్వం కొనసాగించి తెలంగాణలో పచ్చదనం పెంపొందించడంతోపాటు కడియం నర్సరీ రైతులకు అండగా నిలవాలని సూచించారు. ఈ నర్సరీ మొక్కల ప్రత్యేకతలు వాటి పెంపకం తీరుతెన్నులను నర్సరీ రైతులు పుల్లా ఆంజనేయులు, వీరబాబు, రాజశేఖర్ ఆమెకు వివరించారు. అనంతరం పుల్లా చంటి నర్సరీని, పల్ల వెంకన్న నర్సరీని కవిత సందర్శించారు. నర్సరీల్లో పలు విదేశీ, స్వదేశీ మొక్కలను తిలకించారు. కవితకు తొలుత నర్సరీ రైతులు పల్ల సత్తిబాబు, సుబ్రహ్మణ్యం, గణపతి, వెంకటేష్,వినయ్ లు మొక్కను ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

మెరుగైన పారిశుధ్యంతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

మెరుగైన పారిశుధ్యంతోనే ప్రజారోగ్యం సాధ్యమని, అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవుదామని మంత్రి వేణుగోపాలకృష్ణ అన్నారు. రాజమహేంద్రవరం 16వ డివిజన్ శాంతిపురం, వీరభద్రనగర్‌లో ఆయన ఆదివారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ ప్రాంతాలు, నగరాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం ముఖ్యమంత్రి జగనన్న స్వచ్ఛ సంకల్పానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ మేరకు సిబ్బంది, అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. అనంతరం ఆయన జిల్లా ప్రైవేట్ హాస్పిటల్స్ నర్సింగ్ అండ్

డ్రెయినేజీలను పరిశీలిస్తున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

మెడికల్ స్టాఫ్ ట్రేడ్ యూనియన్ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంత్రి వెంట శెట్టి బలిజ గౌడ ఈడిగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాలిక శ్రీను, స్థానిక నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి
ఎంపీ మార్గాని భరత్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తాను చేసిన అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో ఎంఎల్ఎగా ఆశీర్వదించాలని ఎంపీ మార్గాని భరత్‌రామ్ ప్రజలను కోరారు. ఆయన ఆదివారం 21వ వార్డులో పర్యటించారు. ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. తనను ఎంఎల్ఎగా గెలిపిస్తే నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతానన్నారు. నగరంలో 24 గంటలూ మంచినీటి సరఫరా సదుపాయం కల్పిస్తానని హామీ ఇచ్చారు. మెప్మా సభ్యులు నిర్వహిస్తున్న ఆహా క్యాంటీన్‌ను ఆయన సందర్శించి వ్యాపారంపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అజ్జరపు వాసు, ఎవి.రమణ, కె. శేషయ్య, హుండాయ్ రాజు, పి.నాగు, కె.ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

28 నుంచి సామర్లకోట రైల్వే గేట్ మూసివేత

ప్రజాశక్తి - సామర్లకోట

ఈ నెల 28 నుంచి మార్చి 6 వరకూ సామర్లకోట రైల్వే గేటును ట్రాక్ మరమ్మతులు నిమిత్తం మూసి వేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. కాకినాడ నుంచి సామర్లకోట వెళ్లే ప్రజలు సామర్లకోట గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా రైల్వే ఓవర్ బ్రిడ్జి మీద రెండు కిలోమీటర్ల అదనంగా ప్రయాణించి కాకినాడ రోడ్లోకి చేరుకోవాల్సి ఉంటుంది. అలాగే కాకినాడ నుంచి సామర్లకోట ఊర్లోకి వచ్చే ద్విచక్ర వాహనదారులు రైల్వే ఓవర్ బ్రిడ్జి మీదగా స్టేషన్ సెంటర్ మీదుగా సామర్లకోటలోకి రావాల్సి ఉంటుంది. ఈ మేరకు రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ రామసుబ్బారావు తహశీల్దార్, సిఐలకు ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాట్లపై ప్రజలకు అవగాహన కల్పించాలని లేఖలు పంపారు. ట్రాక్ మరమ్మతుల నిమిత్తం ఉత్తర క్యాబిన్ రైల్వే గేట్‌ను మూసి వేస్తున్నట్లు రైల్వే స్టేషన్ మేనేజర్ రమేష్ ధ్రువీకరించారు.

వెంకటేశులు కుమార్తెలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండల పల్లంట్లలో ఇటీవల అప్పుల బాధతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న కట్టా వెంకటేశులు కుమార్తెలకు మానవతా సంస్థ ఆదివారం ఆర్థిక సాయం చేసింది. అతని కుమార్తెలు ఎనిమిదో తరగతి చదువుతున్న కట్టా దుర్గ, నాలుగో తరగతి చదువుతున్న కట్టా శ్రీవల్లిలకు రూ.5వేల చొప్పున చెక్కును అందించారు. పెన్నులు , పుస్తకాలు అందించినారు. ఈ సందర్భంగా మానవత సంస్థ మండల చైర్మన్ బలుసు సత్యనారాయణ మాట్లాడారు. మానవత సంస్థ కులాలకు మతాలకతీతంగా సేవలు నిర్వహించే ఏకైక సంస్థ అని అన్నారు. ఈ కార్యక్రమంలో

సాయం అందిస్తున్న మానవత సంస్థ ప్రతినిధులు

ఎంపిటిసి మాజీ సభ్యురాలు రాయుడు సూర్యకాంతం, ఈద్పుగంటి నాగేశ్వరావు, మానవత సంస్థ ప్రతినిధులు ఆచంట సుభాష్ చంద్రబోస్, బి.వెంకటేశ్వరరావు, కె.సత్యనారాయణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

దిగజారుడి రాజకీయాలు ద్వారంపూడికి పరిపాటి

ప్రజాశక్తి - కాకినాడ

అధికారం కోసం దిగజారుడు రాజకీయాలు చేయడం ఎంఎల్ఎ ద్వారం పూడి చంద్రశేఖర్‌రెడ్డికి పరి పాటి అని మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు విమర్శం చారు. స్థానిక టిడిపి కార్యా లయంలో ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రి కేయుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. అధికారం కోసం కాకినాడ ఎంఎల్ఎ ద్వారం పూడి ఎంతటికైనా దిగజారు తున్నాడని, ప్రశాంత నగరంలో కులాల మధ్య, జాతుల మధ్య, మతాల మధ్య, చిచ్చులు రేపి ఘర్షణలు సృష్టించి లబ్ధిపొం దడానికి కుట్ర రాజకీయాలు చేస్తున్నాడని అన్నారు. మత్స్యకార జాతిని విమర్శించిన ద్వారంపూడి మత్స్యకార జాతికి బహిరంగ క్షమాపణ తెలపాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ బీరక చంద్రశేఖర రావుపై దాడి చేసి ఘర్షణలు సృష్టించాడని, అదేవిధంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌పై బహిరంగంగా అసభ్యకరమైన దూషణలు చేస్తే జనసేన సైనికులు ప్రశాంతంగా తమ నిరసన చేపడతే వారిపై కర్రలతో రాళ్లతో దాడి చేయించి ఘర్షణలు సష్టించాడని ఆరోపించారు.ధన వ్యామోహంతో ద్వారంపూడి తన అనుచరులతో కాకినాడ నగరంలో విపరీతంగా గుట్కా, మట్కా, గంజాయి సరఫరా చేస్తూ యువత భవిష్య త్తును, కాకినాడ నగర ప్రతిష్టను పాడు చేస్తున్నాడని విమర్శంచారు.ఈ సమావేశంలో నగర టిడిపి అధ్యక్షులు మల్లిపూడి వీరు, నాయకులు తుమ్మల రమేష్, గదుల సాయిబాబా, దండిప్రోలు నాగబాబు, సంఘాని నాగేశ్వరరావు, సుంకర దొరబాబు, గుత్తుల మంగరాజు పాల్గొన్నారు.

యానాం వార్తలు

ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి కుమార్, ఎంఎల్ఎ అశోక్, మల్లాడి

జిప్‌మర్ ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి - యానాం

జవహర్ లాల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(జిప్మెర్) మల్టీ స్పెషాలిటీ కన్సల్టింగ్ యూనిట్‌ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ పద్ధతిలో ఆదివారం ప్రారంభించారు. పుదుచ్చేరి జిప్మర్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్ఎన్ దొరై రాజన్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి వ్యవసాయ శాఖ మంత్రి డిజె కుమార్, స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ శ్రీనివాస్ అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖలో ప్రత్యేక ప్రతిపత్తి కలిగిన జిప్మెర్ సంస్థ వైద్య సేవలు ప్రారంభం కావడం ఆనందంగా ఉందన్నారు. అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిప్మర్ ఆసుపత్రితోపాటు, మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ యానాం జిప్మెర్ ఆసుపత్రి ఏర్పాటుకు కేంద్రప్రభుత్వానికి అనేకసార్లు వినతిపత్రాలు సమర్పించానని తెలిపారు. ఆసుపత్రి అవసరాన్ని వివరించడంతో నిధులు మంజూరు చేసి త్వరితగతిన నిర్మాణాన్ని పూర్తి చేశారన్నారు. సభకు అధ్యక్షత వహించిన పుదుచ్చేరి జిప్మర్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్ఎన్ దొరై రాజన్ మాట్లాడుతూ రూ.48.83 కోట్ల నిధులతో జిప్మెర్‌ను నిర్మించినట్లు తెలిపారు. ఈ ఆసుపత్రి వల్ల యానాంతోపాటు తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతాయన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు, ప్రాణాంతక వ్యాధుల వైద్యానికి లక్షలాది రూపాయలు ఖర్చుచేయడంతోపాటు వందలాది కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి తప్పుతుందని అన్నారు. జిప్మర్ ఆసుపత్రిలో గుండె, కేన్సర్, ఊపిరితిత్తులు, కాలేయం తదితర దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఒ మునిస్వామి, మెడికల్ ఆఫీసర్ దిలీప్‌కుమార్ మౌర్య, జిప్మర్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

రైస్ మిల్ వర్కర్స్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - యానాం

యానాం రైస్ మిల్స్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఆదివారం స్థానిక రాజీవ్ గాంధీ మార్కెట్ కాంప్లెక్స్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని అన్నారు. ఢిల్లీ కేంద్రంగా రైతాంగం చేస్తున్న పోరాటాన్ని మోడీ ప్రభుత్వం దుర్మార్గంగా అణిచివేతకు పాల్పడుతుందని తెలిపారు. కార్మికులంతా ప్రజా ఉద్యమాల్లో భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నికైంది. యూనియన్ గౌరవ అధ్యక్షులుగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్, అధ్యక్షులుగా సబ్బతి రాంబాబు, కార్యదర్శిగా తిరుకోటి శ్రీను, ఉపాధ్యక్షులుగా పిల్లి నూకరాజు, వై.అప్పారావు, సహాయ కార్యదర్శులుగా వాకలపల్లి వెంకటేశ్వరరావు, గుత్తాల బాలరాజు, కోశాధికారిగా వాసంశెట్టి అర్జున్‌రావు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

ఇలాగైతే చదువులు సాగేదెలా?

ప్రజాశక్తి - కడియం

తరచూ ఏదో ఒక కార్యక్రమం చేపట్టి, ఇబ్బందులు కలిగించడంతో పిల్లలు చదువులు ఎలా కొనసాగుతాయని విద్యార్థుల తల్లితండ్రులు, పూర్వవిద్యార్థులు, సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నెలకు మూడు ప్రయివేటు, ఆరు ప్రభుత్వ కార్యక్రమాలు అన్నట్లుగా కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిస్థితి ఉందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఏ కార్యక్రమం చేపట్టినా ఒకరోజు ముందుగానే టెంట్లు, షామియానా, మైక్‌లు వగైరాలతో హోరెత్తిస్తున్నారన్నారు. మరో నాలుగు రోజుల్లో ఇంటర్ పరీక్షలు జరగనుండగా మొన్న గురువారం కూడా ఒక కార్యక్రమం అట్టహాసంగా చేపట్టడంతో ఇదే ప్రాంగణంలో వున్న ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరి కొన్నిరోజుల్లో 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఇటువంటి కార్యక్రమాలకు తాత్కాలికంగా నైనా స్వస్తి పలకాలని పలువురు కోరుతున్నారు.

బోరును ప్రారంభిస్తున్న సర్పంచ్ సత్యనారాయణ

సొంత నిధులతో తాగునీటి పైపులైన్

ప్రజాశక్తి-నల్లజర్ల

మండలంలోని ఆవుపాడు గ్రామం, కొత్తపేట కాలనీలో ప్రజలకు తాగునీటిని అందించేందుకు సర్పంచ్ అచ్యుత సత్యనారాయణ తన సొంత నిధులతో బోరు తవ్వించి పైపులైను వేయించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బోరు వేయించానని ఆయన తెలిపారు. కొంతమంది సహకరించనందున పైప్ లైన్ నిర్మించేందుకు రెండేళ్లు పట్టిందన్నారు. ఎండాకాలం దృష్ట్యా ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో రెండు కిలోమీటర్ల మేర పైపులైను వేయించి ఆదివారం ప్రారంభించారు. ప్రజలందరూ సహకరిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు.

నల్లజర్ల మండలంలో మంత్రి వనిత పర్యటన

ప్రజాశక్తి-నల్లజర్ల

తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం నబిపేట గ్రామంలో హోం మంత్రి తానేటి వనిత పర్యటించారు. ఆదివారం వైసిపి నాయకులతో సమావేశమయ్యారు. ఆటో యూనియన్ సభ్యులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె పలు చోట్ల నాయకులతో సమావేశాలు నిర్వహించారు. ఆమె వెంట సర్పంచ్ గోతం సత్యలక్ష్మి, వైసిపి మండల అధ్యక్షులు జి.శ్రీనివాస్, నాయకులు కారుమంచి రమేష్, కాకర్ల రాజారావు, చల్లారి శ్రీనివాస్, ఎంపిపి బంక జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.